www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 మార్చి 2024
5
కాకినాడ

4న వికాస కార్యాలయంలో జాబ్ మేళా

ప్రజాశక్తి-కాకినాడ

వికాస కార్యాలయంలో ఈ నెల 4న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెరైన్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్, ఒప్పో మొబైల్స్, భారత్ ఫోర్జ్ కంపెనీ, బృందావన్ హాస్పటల్, ఐసిఐసిఐ బ్యాంక్, డెక్కన్ కెమికల్స్, సిజిఐ ఆటోమోటివ్ లిమిటెడ్, డిక్సన్ కంపెనీల్లో పలు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 4న కలెక్టరేట్ ప్రాంగణంలోని వికాస కార్యాలయం వద్ద ఉదయం 9గంటలకు సర్టిఫికెట్ జెరాక్స్‌తో హాజరవ్వాలని చెప్పారు. మరిన్ని వివరాలకు 7799376333 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

కదం తొక్కిన భవన కార్మికులు

- రెండు గంటల పాటు నిరసన
- అడ్డుకున్న పోలీసులు, తోపులాట

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

భవన నిర్మాణ కార్మికులు కష్టపడి దాచుకున్న రూ.2,500 కోట్ల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ఇతర అవసరాలకు మళ్లించడం దారుణమని, తక్షణమే సంక్షేమ నిధులను కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు బిల్డింగ్ వర్కర్లు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయాన్ని వారు ముట్టడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై నినాదాలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వందలాదిమంది భవన నిర్మాణ రంగ కార్మికులు కలెక్టరేట్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీసులు కార్మికులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయగా వారిని తోసుకుంటూ కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు కార్మికులు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అక్కడ సుమారు రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. పోలీసులు, సిఐటియు నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గడిగట్ల సత్తిబాబు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో పని చేసే 25 లక్షల కుటుంబాలకు జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల నుంచి అన్యాయం చేస్తున్నారన్నారు. దాచుకున్న సొమ్ము రూ.2500 కోట్లు అక్రమంగా చట్ట విరుద్ధంగా తరలించడం తగదన్నారు. 2019 నుంచి నష్టపరిహారాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణం చెల్లించాలని, సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ ఇచ్చిన 1214 సర్క్యులర్ మెమోను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందుతున్న నిర్మాణ రంగ కార్మికులు దాచుకున్న లేబర్ సెస్ నిధులను జగన్ ప్రభుత్వం పవర్ కార్పొరేషన్ పేరుతో తరలించుకు పోయి సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా వ్యవహరిస్తుండడం దారుణం అన్నారు. సంక్షేమ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా కార్మికుల, కూలీల సొమ్ము కాజేసి చీటింగ్ చేసారని విమర్శించారు. కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేయాలని స్వయానా ముఖ్యమంత్రి జగన్ 1214 మెమో ద్వారా ఆదేశించడంతో సహజ, ప్రమాద మరణాలలో గాయపడిన, చనిపోయిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరగడంతో క్రెడాయ్ సంస్థలో బిల్డర్లు సైతం నిర్మాణాలు నిలుపుదల చేయడంతో పనులు దొరక్క ఇతర రాష్ట్రాలకు వలసలు పోవాల్సిన పరిస్థితులకు జగన్ ప్రభుత్వమే కారణమన్నారు. మానవత్వం లేకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడిన జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు కాకినాడ రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి పంతం నానాజీ మద్దతు తెలిపారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లో సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు చేర్చాలని సంఘం నాయకత్వం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింతల సత్యనారాయణ, కిర్లంపూడి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జీవా, బోరా సత్తిబాబు, కార్పెంటర్ల సంఘం నాయకులు చక్రం, తాపీ మెస్త్రీల సంఘం నాయకులు చికట్ల సాంబశివ, కరప భవన నిర్మాణ సంఘం నాయకులు సురేష్, చేబ్రోలు వెంకటరమణ, నందేశ్వరరావు, కరణం విశ్వనాథం, కుంచే చిన్న, శివయ్య, జట్ల రెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, దారపురెడ్డి క్రాంతి, వర్కింగ్ కమిటీ సభ్యులు నక్కెళ్ల శ్రీను, షేక్ పద్మ, నర్ల ఈశ్వరి, టి.రాజా, మెడిశెట్టి వెంకట రమణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

ప్రజాశక్తి - సామర్లకోట, రౌతులపూడి, పిఠాపురం

ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమాయ్యాయి. సామర్లకోటలో పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రగతి కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు ఉండగా మెదటి ఇంటర్ విద్యార్థులు పరీక్ష రాశారు. సామర్లకోటలో రెండు పరీక్ష కేంద్రాలు మాత్రమే ఇవ్వగా జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు గదులు సరిపడక పోవడంతో చెంతనే ఉన్న జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల తరగతి గదులను అధికారులు ఇంటర్ పరీక్షలకు ఉపయోగించారు. మరో 415 మందితో ప్రగతి కళాశాలలో రెండో పరీక్ష కేంద్రం నిర్వహించారు.

రౌతులపూడి మండలంలోని ఎ.మల్లవరంని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో 364 మంది విద్యార్థులకు 27 మంది హాజరు కాలేదని సిఎస్ వను జోగరాజు తెలిపారు.

పిఠాపురం పట్టణంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో 1,037 మంది విద్యార్థులకు 1,007 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయం కూడా అధికారులు ఏర్పాటు చేశారు.

జగ్గంపేట స్థానిక బాలయోగి గురుకులం బాలికల పాఠశాల, అక్షర కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు రాశారు. విద్యార్థులను బస్సుల్లో జూనియర్ కళాశాల, అక్షర కళాశాల సెంటర్స్‌కు చేర్చారు.

పిఠాపురంలో పరీక్షలకు వెళుతున్న విద్యార్థులు

పనులను పరిశీలిస్తున్న ఎంపీ వంగా గీత

రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు సహకారం : ఎంపీ గీత

ప్రజాశక్తి - సామర్లకోట

అమృత భారత్ పథకంలో జరుగుతున్న సామర్లకోట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని కాకినాడ ఎంపీ వంగా గీత చెప్పారు. శుక్రవారం సామర్లకోట రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను ఎంపీ గీత పరిశీలించారు. పనులను వివరాలను రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా శాయశక్తులా కృషి చేస్తానని ఎంపీ గీత హామీ ఇచ్చారు. అనంతరం వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఆమె విజయవాడ వెళ్లారు.

జగనన్న విద్యా దీవెన విడుదల

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో 2023-24 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా మొత్తం 41,474 మంది విద్యార్థులకు రూ.28.84 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. 2023-24 మొదటి ఫేజ్‌కు సంబంధించి జగనన్న విద్యా దీవెన ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ కృష్ణా జిల్లా పామర్రులో శుక్రవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జగనన్న విద్యా దీవెన జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కలెక్టర్ కృతికాశుక్లా, కార్పొరేషన్ల డైరెక్టర్లు అనసూరి ప్రభాకర్,ఉయ్యూరు వీరప్రసాద్, బిళ్లకుర్తి నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా ప్రాధాన్యాన్ని గుర్తించి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఆర్థిక సమస్యలు పేద కుటుంబాల పిల్లల ఉన్నత చదువులకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పక ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు ఇచ్చేలా వారి తల్లుల ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం జమ చేస్తోందని కలెక్టర్ వివరించారు. 2023-24, అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి కాకినాడ జిల్లాలో 37,136 మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఇబిసి, ముస్లిం, మైనారిటీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.28.84 కోట్లు జమవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి వై.వాణి, గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయశాంతి హాజరయ్యారు.

ఒఎన్‌జిసి పైప్‌లైన్ పనుల అడ్డగింత

ప్రజాశక్తి-కాకినాడ

తాళ్లరేవు, భైరవపాలెం తదితర మత్స్యకార ప్రాంతాల్లో మత్స్యకారులకు ఇస్తున్న పరిహారం తమకూ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాకినాడ నగరం, పరిసర గ్రామాలకు చెందిన మత్స్యకారులు పోర్టు ఏరియాలో ఒఎన్‌జిసి, రిలయన్స్ కంపెనీల పైప్‌లైన్ పనులను శుక్రవారం అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి చేరుకుని మత్స్యకారులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ కాకినాడ, పరిసర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఒఎన్‌జిసి రిలయన్స్ రిగ్గుల కార్యకలాపాలు జరిగే ప్రాంతంలో వేట నిషేధం వల్ల ఉపాధి కోల్పోతున్నారన్నారు. ఈ విషయంపై 2009 నుంచీ మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాలని పోరాడుతూనే ఉన్నా మత్స్యకారులకు న్యాయం జరగడం లేదన్నారు. సముద్రంలో ఒఎన్‌జిసి, రిలయన్స్ రిగ్గులకు సంబంధించి కార్యకలాపాలకు అన్ని సౌకర్యాలను కాకినాడ నగరం నుంచి పొందుతున్నారన్నారు. అయినప్పటికీ ఒఎన్‌జిసి రిలయన్స్ యాజమాన్యాలు మత్స్యకారులకు న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. రెండు మూడు రోజుల్లో మరలా ఒకసారి ఒఎన్‌జిసి, రిలయన్స్ అధికారులను ప్రతినిధులను కలిసి వినతిపత్రం అందిస్తామన్నారు. నష్టపరిహారం చెల్లించే వరకూ పనులను ముందుకు సాగనివ్వమని ఎంఎల్ఎ ద్వారంపూడి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మత్స్యకారులు పాల్గొన్నారు.

పనులను అడ్డుకుంటున్న మత్స్యకారులు

నేడు కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌పై సదస్సు

ప్రజాశక్తి-కాకినాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు మధ్య తరగతి ప్రజలపై ప్రభావం అనే అంశంపై శనివారం రఘుపతి వేంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిరంచనున్నట్లు స్టడీ సర్కిల్ కన్వీనర్ గోవిందరాజులు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు ముఖ్యవక్తగా శనివారం సాయంత్రం ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు సకాలంలో హాజరై, బడ్జెట్లో నిధులు కేటాయింపులు, బడ్జెట్ ఎవరికి లాభకరంగా ఉందో వంటి విషయాలపై అవగాహన చేసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో పేద, మధ్య తరగతి ప్రజల పక్షాన నిలబడే వారికి మద్దతుగా నిలవాలని కోరారు. అందరూ హాజరై సదస్సును జయప్రదం చేయాలని గోవిందరాజులు కోరారు.

గురుకులం పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం, కరప, తునిలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని పెద్దాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎర్నస్ట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3, 4 తరగతులు చదివిన ఒసి, బిసి విద్యార్థులు 9 నుంచి 11 ఏళ్ల మధ్య వయస్కులు, ఎస్‌సి, ఎస్‌టి 9 నుంచి 13 ఏళ్ల మధ్య వయస్కులు, దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష లోపు ఉండాలన్నారు. విద్యార్థుల దరఖాస్తులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామన్నారు. ఇతర వివరాలకు 9490186560, 9849642721, 9989757744 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

ప్రగతి కళాశాలలో స్ట్రైడ్స్ 2024

ప్రజాశక్తి-గండేపల్లి

మండలం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం స్ట్రైడ్స్-2024 నిర్వహించారు. జెఎన్‌టియుకె నుంచి డాక్టర్ ఎంహెచ్‌ఎం కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్ట్రైడ్స్-2024 సావనీర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు, ముఖ్య అతిథి ఎంహెచ్‌ఎం కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యలో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవి.హరనాథబాబు, ఎం.సతీష్, జి.నరేష్, వైస్ ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలకు నాక్ ప్లస్ గుర్తింపు

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య క్యాంపస్‌లోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు న్యాక్ ఎ-ప్లస్‌ప్లస్ గుర్తింపు లభించినట్లు విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. కళాశాలలోని ల్యాబ్, లైబ్రరీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, మౌలిక సదుపాయాలు అంశాలను పరిశీలించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు తమ కళాశాలకు 3.51 స్కోర్‌తో నాక్ ఎ-ప్లస్‌ప్లస్ గుర్తింపు లభించినట్లు సతీష్‌రెడ్డి తెలిపారు. దేశంలోని విద్యాసంస్థల, యూనివర్సిటీ క్వాలిటీ స్టేటస్, కరికులం, టీచింగ్, లెర్నింగ్, ప్రాసెస్, ఫ్యాకల్టీ రీసెర్చ్ కళాశాల మౌలిక వసతుల ఆర్థిక వనరులు తదితర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో ప్రమాణాలుగా తీసుకుని ఈ గుర్తింపు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్. డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డీన్‌లు డాక్టర్ పిఎస్‌వివిఎస్.రవికుమార్, డాక్టర్ జి.రామకృష్ణ, విభాగాధిపతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సతీష్ రెడ్డి

టిడిపితో రజకుల సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి-కాకినాడ

రజకుల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని ఎంఎల్‌సి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వారపు రామారావు, కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బిసి సెల్ రజక సాధికార కమిటీ కన్వీనర్ ఎవిడి మెంటారావు అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రజక భరోసా బాట సమావేశం నిర్వహించారు. టిడిపి రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపసాల రామకృష్ణ, శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, చప్పిడి వెంకటేశ్వరరావు, తాతపూడి రామకృష్ణ, పెరిక కన్వీనర్ వనపర్తి బద్రి తదితరులు ప్రసంగించారు. రజకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా దువ్వారపు రామారావు మాట్లాడుతూ టిడిపి హయాంలో బిసి కులాలకు ఆదరణ పథకం ద్వారా సామగ్రి పనిముట్లు, రజకులకు వాషింగ్ మిషన్, ఐరన్ బాక్సులు, సబ్సిడీపై అందించి వారిని ఆదుకునట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముగ్గల్ల బాబూరావు, గొలితు సత్యనారాయణ, నరం శ్రీనివాసరావు, అనకాపల్లి గణేష్ రావు, ర్యాలి రాంబాబు, సీల అప్పలరాజు, చోడవరపు సత్యనారాయణ, వేల్పూరి వెంకటేష్, వాకలపూడి రాజు, సైనవరపు పెదబాబు, గంజివరపు సుబ్బారావు, కలిదిండి తాతారావు, పెదపూడి చంటిబాబు, కోడూరి సూరిబాబు, వేములపూడి వెంకటరమణ, కలిదిండి సురేష్, మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని సర్పంచుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సర్పచులు శుక్రవారం కాకినాడలో ర్యాలీ, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు ర్యాలీగా వస్తున్న సర్పంచులను కలెక్టరేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. కార్యాలయంలోనికి వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సర్పంచులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అప్పటికే టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు అక్కడికి రావడంతో ఉద్రిక్తత బాగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సర్పంచులు నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి.రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ప్రసంగించారు. గత మూడేళ్లుగా తమ గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోకపోగా రోడ్లు, కాలువలు, తాగునీరు, వీధి దీపాలు వంటివి ప్రజలకు సమకూర్చలేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు వేసిన ప్రజలు తమను తిడుతున్నా ఏమీ చేయ లేకపోతున్నామని వాపోయారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా ఇతర ఆదాయం ద్వారా వచ్చే తమ సొంత నిధులను, కేంద్ర ప్రభుత్వం తమ గ్రామాల అభివద్ధి కోసం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధుల రూ.వేల కోట్లను వైసిపి ప్రభుత్వం దొంగిలించి తన సొంత పథకాలకు అవసరాలకు దారి మళ్లించి వినియోగించుకుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ వాలంటీర్లు, సచివాలయ గృహసారథులు, కన్వీనర్లను కొత్తగా ప్రవేశపెట్టి పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల హక్కులు, అధికారాలను తుంగలో తొక్కిందన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. జల్లి బాలరాజు, ఉపాధ్యక్షుడు వై.వినోద్ రాజు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.శాంతకుమారి, రంబాల రమేష్ కుమార్, నాయకులు చుక్కా ధనంజయ యాదవ్, ప్రభాత్, నందమూరి రాజా, చిక్కం దొరబాబు, పెద్దిరెడ్డి రాము పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద సర్పంచుల ధర్నా

కూలి రేట్లు పెంచాలని హమాలీల నిరసన

ప్రజాశక్తి- సామర్లకోట

పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి కూలి రేట్లు పెంచాలని బేవరేజ్ హమాలీస్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు శుక్రవారం సామర్లకోట బేవరేజ్ డిపో దగ్గర హమాలీలు అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విప్పర్తి కొండలరావు మాట్లాడుతూ గత సంవత్సరం 2023 అక్టోబర్ నెలతో ఎగుమతి రేట్లకు సంబంధించి అగ్రిమెంట్ ముగిసిందని, నవంబర్ నుంచి రేట్లు పెంచి నూతన ఒప్పందం అమలు చేయాల్సి ఉందని చెప్పారు. ఎండిని నాలుగుసార్లు కలసి వినతిపత్రం అందజేసినా కాంట్రక్టర్‌ను పిలిపించి చర్చలు జరుపుతామని కాలయాపన చేస్తూ వస్తున్నారన్నారు. ఒక పక్క నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంటు ఛార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఈ పరిస్థితిలో రోజు కూలితో హమాలీల కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్పొరేషన్ యాజమాన్యం కాంట్రాక్టర్‌ను పిలిపించి వేతన ఒప్పందం అమలు చేయాలని, లేని పక్షంలో సమ్మెలోకి వెళ్ళవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బి.ఆదినారాయణ, వి.అప్పలరాజు హమాలీలు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా నిరసన చేస్తున్న హమాలీలు

వీధి దీపాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

ప్రజాశక్తి-కాకినాడ

నగర వీధుల్లో వెలగని వీధి దీపాలు అధికంగా ఉన్నాయని, వీటిపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ప్రజలు ఫిర్యాదు చేస్తే తప్ప రిపేర్లు నిర్వహణ చేయకపోవడం తగదన్నారు. పలు వీధుల్లో ఏడాది ఆరు నెలలు కాలం నుంచి కూడా వెలగని వీధి దీపాలున్నాయన్నారు. లైటింగ్ తగ్గిపోయిన వీధి దీపాలను మార్పు చేయడం లేదన్నారు. వీధి దీపాల నిర్వహణపై వెలగని వాటిని గుర్తించి విద్యుత్ వెలుగులు అందించేందుకు నగరవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో కమిషనర్ పర్యటించి వెలగని వీధి దీపాల మరమ్మతులకు తక్షణ చర్యలు వహించాలని కోరారు. వెలగని వీధి దీపాల స్తంభాలకు చర్యలు కోరుతూ రేట్ పేయర్స్ ద్వారా బహిరంగ ప్రజా నోటీసులు అంటిస్తామని నిరసనగా రాత్రివేళల్లో కాగడా ప్రదర్శనలు చేపడతామని తెలిపారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

కోరంగిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని శుక్రవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరంగి పంచాయతీ సీతారాంపురంలో వైసిపి మండల అధ్యక్షుడు కాదా గోవింద్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, గెద్దాడ బూరియ్య, రామకృష్ణ, నల్లి శ్రీను, పెయ్యల శ్రీనివాస్, కట్టా ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటుతో రాష్ట్రం దశ మార్పు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వచ్చే ఎన్నికల్లో వినియోగించే ఓటు రాష్ట్ర దశ దిశ నిర్దేశించేదిగా ఉండాలని టిడిపి అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ పిలుపునిచ్చారు. ఏలేశ్వరంలో శుక్రవారం నిర్వహించిన ఫస్ట్ ఓటు ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి పాలన అంతమొందించేందుకు టిడిపి జనసేన కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు నియంతృత్వానికి, మానవత్వానికి మధ్య జరుగుతున్న పోరాటమమని చెప్పారు. ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పెంద్ర శ్రీను, కోనాల వెంకటరమణ, నాగబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి వంతెన సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కాకినాడ వైపు నుంచి వస్తున్న కారు, యానాం వైపు నుంచి కాకినాడ వెళుతున్న బైకు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో బైకుపై ఉన్న సామర్లకోట మండలం హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన బచ్చల రాహుల్ (27) అక్కడికక్కడే మరణించాడు. కాకినాడ సర్పవరానికి చెందిన బల్ల సునీల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు 108లో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కోరంగి ఎస్‌ఐ రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మీనానగరం గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం పేకాడుతున్న ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. వారి నుంచి రూ.4,100 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి పట్టుకున్న పోలీసులు

4.5 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - గోపాలపురం

అక్రమంగా లారీలో తరలిస్తున్న 4.5 కేజీల గంజాయిని జగన్నాథపురం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ కె.సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగన్నాథపురం చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. వీటిని చూసి పారిపోవడానికి ప్రయత్నించిన గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రానికి వెళుతున్న లారీలో ఇద్దరు వ్యక్తులు రెండు బ్యాగుల్లో నాలుగున్నర కేజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. గంజాయిని సీజ్ చేసి అరెస్టు చేశామని తెలిపారుర. సిఐ పి.బాలసురేష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న దుకాణం

రాజోలులో భారీ అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు వశిష్ఠ గోదావరి పుష్కర ఘాట్ సమీపంలో గ్రంధి నాగ వెంకట సుబ్బారావుకు చెందిన కనకం ఫాన్సీ అండ్ జనరల్ స్టోర్స్‌లో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ.50 లక్షల విలువ చేసే కిరాణా, ఫాన్సీ సరుకులు పూర్తిగా కాలి దగ్ధం అయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో రాజోలు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించినా ఫైర్ ఇంజన్ డ్రైవర్ లేని కారణంగా పాలకొల్లు నుంచి, ఒఎన్‌జిసి నుంచి ఫైర్ ఇంజన్లు రప్పించారు. అప్పటికే షాపు రెండో అంతస్తులోని మంటలు వ్యాపించి సరుకులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.పార్ధ సారథి, పాలకొల్లు అసిస్టెంట్ డిస్టిక్ అగ్నిమాపక అధికారి,రాజోలు ఇంఛార్జి అగ్నిమాపక అధికారి బి.బాలకష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సార్క్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు.

సభలో ప్రసంగిస్తున్న సూరిబాబు రాజు

ఎన్ఎస్ఎస్ ద్వారా సేవా గుణం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా గుణం పెంపొందడంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయని మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు అన్నారు. స్థానిక మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 5 ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీలోని మున్సిపల్ పాఠశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్య చౌదరి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సేవా శిబిరాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక దృక్పథం, సామాజిక పరిశీలనా జ్ఞానం పెంపొందుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మేడిశెట్టి తాతాజీ మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేది వరకు ఈ సేవా శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ సభలో హెచ్ఎం జివివి.సత్యనారాయణ, ఎస్.రామారావు పాల్గొన్నారు.

జిజిహెచ్ పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 27వ రోజు పోరాటంలో భాగంగా కాకినాడలోని పిఎఫ్ ఆఫీస్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్ మాట్లాడారు. జిజిహెచ్‌లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికుల పిఎఫ్ విషయంలో కాంట్రాక్టర్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చట్ట ప్రకారం రూ.16 వేల వేతనం ఇవ్వాలని జిఒ ఉన్నా, ఆ జిఒ ప్రకారం వేతనం ఇస్తున్నానని చెప్తూ కార్మికులు వాటా యజమాని వాటా పిఎఫ్ కటింగ్‌ను కార్మికుల జీతం నుంచే కట్ చేసి పిఎఫ్ ఖాతాకు జమ చేస్తున్నారన్నారు. దీనివల్ల ఒక్కొక్క కార్మికుడూ రూ.1600 వరకు కోల్పోతున్నారని చెప్పారు. తక్షణమే పిఎఫ్ అధికారులు యజమాని చెల్లించవలసిన పిఎఫ్ వాటాను యజమాని సొమ్ము నుంచి చెల్లించే విధంగా కార్మికులు జీతం నుంచి చెల్లించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మార్చ్ 5వ తేదీ నుంచి సమ్మె చేయడానికి కూడా సిద్ధపడుతున్నామన్నారు. అనంతరం పిఎఫ్ అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, వివిఎస్.కుమార్, రవిబాబు, శేషుబాబు, లక్ష్మీ ప్రియ, కుమారి, పుష్ప, ప్రసాద్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న జిజిహెచ్ శానిటేషన్ కార్మికులు

ట్యాక్సీ ఓనర్స్, డ్రైవర్స్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - యానాం

యానాం రెసిడెన్షియల్ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక టాక్సీ స్టాండ్ వద్ద అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం పెదబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎండి. సులేమాన్, కార్యదర్శిగా కుంచే సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా పంపన మధు, సహాయ కార్యదర్శిగా కొండి సురేష్, కోశాధికారిగా కొండే కృష్ణ ప్రసాద్, సలహాదారునిగా గుత్తాల రాజేష్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎండి సులేమాన్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో టాక్స్ పెంచడం వల్ల టాక్సీ డ్రైవర్లపై అధిక భారం పడుతోందన్నారు. డ్రైవర్ల జీవనాధారాన్ని దృష్టిలో పెట్టుకుని టాక్స్‌ను ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు.

పెయింటర్స్‌ను అన్ని విధాలా ఆదుకుంటాం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని పెయింటింగ్ వర్కర్స్ అందరినీ అన్ని విధాలా ఆదుకుంటామని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక 5వ వార్డు మూలపేటలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ వైసిపి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, త్సలికి సత్యభాస్కరరావు, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, వైసిపి నాయకులు తాడి రాజశేఖర్, నాగబోయిన రాజబాబు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -కరప

ఐదేళ్ల వయసు ఉన్న పిల్లలకు తల్లిదండ్రులంతా మార్చి 3న పల్స్ పోలియో సందర్భంగా డ్రాప్స్ వేయించాలని వైద్యాధికారులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాస్ నాయక్ కోరారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం మార్చి 3న 'పల్స్ పోలియో చుక్కలు' కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు . అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల వయసు వరకు ఉన్న పిల్లల కోసం రెండు పోలియో చుక్కలు నోటి ద్వారా వేయించడం వల్ల పోలియోను నివారించవచ్చన్నారు. హైరిస్క్ ప్రాంతాలైన కారిపల్లి ఇటుకబట్టీల వద్ద, గొడ్డటిపాలెం, ఇటుక బట్టీల వద్ద, పెనుగుదురు బ్రిడ్జి వద్ద వలస వచ్చిన వారు, ఉప్పలంక వద్ద మొండిలో పడవలపై ఉన్న వారి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-గండేపల్లి

ఐదేళ్ల పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆయన మాట్లాడుతూ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ గండేపల్లి పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో 2,589 మంది పిల్లలకు 26 పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేస్తారన్నారు.

ఈశ్వర్ ఫెస్ట్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌సి విభాగం విద్యార్థులు గుంటూరులో ఈశ్వర్ ఇంజినీరింగ్ కాజేజ్‌లో నిర్వహించిన ఈశ్వర్ ఫెస్ట్ 2౩24లో ఉత్తమ ప్రతిభ కనబరించారు. జాతీయ స్థాయి టెక్నికల్, సాంస్కృతిక విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో సరికొత్త ఆలోచనలతో అద్భుతమైన స్కిట్‌ను ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. ద్వితీయ బహుమతి సాధించడంతో పాటు నగదు బహుమతిని సొంతం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాలాజీ, తరుణ్, హర్ష, ప్రహర్ష్, రాహుల్, మనీషా, సాధ్వి, తరుణి, హరిత, దివ్యదేవి, అకడమిక్స్ డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, సిఎస్‌సి విభాగం అధ్యాపకులను అభినందించారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరిగేలా సిబ్బంది కృషి చేయాలని రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లకు పలు అంశాలపై నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో సిబ్బంది తమ పనులు పక్కన పెట్టి ఎన్నికల విధుల్లో పూర్తిగా బాధ్యులవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పూర్తిగా పాటించాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదన్నారు. సెక్టార్ అధికారులకు, ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఎటువంటి ఫిర్యాదులు అందినా 10 నిమిషాల్లో ఎన్నికల కమిషన్‌కు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు జాన్ కెనడి, సీతారామారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గొల్లలగుంటలో వైసిపి సమావేశం

ప్రజాశక్తి - జగ్గంపేట

రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం అన్నారు. మండలంలోని గొల్లలగుంట గ్రామంలో శుక్రవారం వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సాగు, తాగు నీరు సమస్య లేకుండా చేశామని ఆయన తెలిపారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ రాజు, ఒమ్మి రఘురాం, అత్తులూరి సాయిబాబు, గఫూర్, గణేష్ రాజా పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

పరిశ్రమల ఏర్పాటు, యువతకి ఉపాధి అవకాశాలే లక్ష్యంగా పని చేస్తామని వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. స్థానిక సుధా ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' సభలో ఆయన ప్రసంగించారు. పెద్దాపురం వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో చీకట్ల కిషోర్, జక్కంపూడి గణేష్, దవులూరి సుబ్బారావు, అయ్యారక ఆవాల రాజేశ్వరి, లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోసెస్, ఎంపిపిలు పెంకే సత్యవతి, బొబ్బరాడ సత్తిబాబు, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, మోరంపూడి రంగా, మేడిశెట్టి వీరభద్రం, బంగారు కృష్ణ, ఆవాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన నాయకులతో చినరాజప్ప

మద్దతు కోరిన ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి- సామర్లకోట

ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం పలువురు ప్రముఖులను కలిసి రాబోయే ఎన్నికల్లో టిడిపి తరపున తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. వెంకట రామ ఆయిల్ మిల్లు నిర్వాహకులు నేమాని సుబ్బారావు, మహేష్ కుటుంబాలను ఆయన కలిశారు. సామర్లకోటలోని డాక్టర యార్లగడ్డ సత్యనారాయణ, బిక్కిన సాయి కుటుంబాలను మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్ మోహన్, బలుసు వాసు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నిమ్మకాయల కిరణ్, తాతపూడి అరుణ్ వంశీ, గోల్తి సత్యనారాయణ పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్లు సప్పా సుబ్రహ్మణ్యం, గండేటి సూర్య కుమారి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీశ్, నిమ్మకాయల కిరణ్, తాతపూడి అరుణ్ వంశీ, గొల్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాతృశక్తి అధ్యక్షురాలిగా చిట్టంశెట్టి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మాతృశక్తి అధ్యక్షురాలిగా చిట్టంశెట్టి నాగమల్లేశ్వరి నియమితులయ్యారు. శుక్రవారం ఆర్గనైజర్స్ ఎడివి. ప్రసాద్, కటకం కిరీటి ఆధ్వర్యాన కార్యవర్గం ఎంపి కయ్యింది. కార్యదర్శిగా వాగు కల్యాణి, ఉపాధ్య క్షులుగా జి.గిరిజ, కె.రమా దేవి, కార్యదర్శులుగా మహాలక్ష్మి, మంగమణి, గౌరవాధ్యక్షురాలిగా వి.సూర్య కుమారి ఎంపికయ్యారు.

నాగమల్లీశ్వరి

సేవా గుణం కలిగి ఉండాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

ప్రజలంతా సేవాగుణం కలిగి ఉండాలని కెల్ల ఆదినారాయణ అన్నారు. కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెంలో శ్రీధర నిర్మల ఆశ్రమం 63వ వార్షికోత్సవంలో వేదాంత వైజ్ఞానిక సభకు ఆదినారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ హాజరై మాట్లాడారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ఆశ్రమ భక్తులకు ఎంఎల్ఎ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్ష, కార్యదర్శులు కొపనాతి బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కొపనాతి లలిత, నాగరాజు, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, బర్రే బుజ్జి బాబు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, undersigned **Gundabathula Setamahalakshmi** (Old Name) W/o. Srini Govindarao, R/o. D.No. 2-185, Kommulavaripalem, Pedapatnam lanka, Mamidikuduru Mandal changing my name from **Gundabathula Setamahalakshmi** (Old Name) to **Gundabattula Sita Maha Lakshmi** (New Name) shall hence forth I am being called as **Gundabattula Sita Maha Lakshmi** (New Name) for all purposes.

పట్టాదారు పాస్‌బుక్ పడిపోయినది

పూసల ప్రకాశం, S/o. వీర్రాజు అను నాకు గొల్లప్రోలు మండలం, తాటిపర్తి గ్రామంలో సర్వే నెం. 153-2ఐ లో పట్టా నెం. 971లో 0.55 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. సదరు భూమికి చెందిన **పట్టాదారు పాస్‌బుక్ నెం. 04219-080547** ను ది. 08-01-2024వ తేదీన మా ఇంటి నుండి గొల్లప్రోలు తహశీల్దార కార్యాలయానికి నేను ద్విచక్ర వాహనంపై కవరులో పెట్టుకొని వెళ్ళుచుండగా సదరు పట్టాదారు పాస్‌బుక్ పెట్టిన కవరు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

ఇట్లు: **పూసల ప్రకాశం, S/o. వీర్రాజు, డోర్ నెం. 3-1-35, కృష్ణుడి గుడి వీధి, తాటిపర్తి గ్రామం, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9949727684**

ఐ.డి. కార్డు పడిపోయినది

పిఠాపురం మండలం, వెల్దుర్తి గ్రామానికి చెందిన బస్సా రాజా, S/o. సూరిబాబు అను నేను HDFC HallMark Finance Services రాజమహేంద్రవరంలో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాను. ది. 26-2-2024వ తేదీన పిఠాపురం నుండి మా ఇంటికి వెళ్ళుచుండగా సదరు సంస్థ ఐ.డి. కార్డు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

ఇటు: **బస్సా రాజా, S/o. సూరిబాబు, వెల్దుర్తి గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా, సెల్: 90143 03554**

ఉచిత గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రధాన మంత్రి ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్స్‌ను శుక్రవారం స్థానిక జెడ్‌పిటిసి ఒమ్మి బిందుమాధవి పంపిణీ చేశారు. ఈ పథకం కింద పంపిణీ చేసే కనెక్షన్స్‌కు ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందిస్తామని తెలిపారు. ఈ పథకం కింద శుక్రవారం 82 ఉచిత కనెక్షన్స్ అందిస్తామని తెలిపారు. గ్యాస్ సదుపాయం లేని నిరుపేదలు ఈ పథకం క్రింద అర్జీ పెట్టుకుంటే వారికి కూడా అందిస్తామని బిందుమాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీధర్, గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజ్, కిలపర్తి వీరబాబు పాల్గొన్నారు.

కనెక్షన్లు పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి బిందు మాధవి

వేణును అభినందిస్తున్న ఆదిత్య సిబ్బంది

ఆదిత్య విద్యార్థికి పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ బిబిఎ విభాగం విద్యార్థి డి.వేణు మణికంఠ 105 కేజీల పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి తెలిపారు. ఇటీవల కాకినాడ పిఆర్.కళాశాలలో నిర్వహించిన ఇంటర్ కొలిగేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. మణికంఠ తన కెరీర్‌లో స్వర్ణం 5, వెండి 5, కాంస్యం 5 పతకాలు సాధించాడని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులు కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాక క్రీడల్లో రాణించడానికి అవసరమైన తోడ్పాటును ప్రతి విద్యార్థికీ అందిస్తున్నామని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.విజయ భార్గవి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.ధర్మరాజు, సిబ్బంది మణికంఠను అభినందించారు.

CHANGE OF NAME

I, undersigned **Gundabathula Srini Govindarao** (Old Name) S/o. Late Koteswararao, R/o.D.No.2-185, Kommulavaripalem, Pedapatnam lanka, Mamidikuduru Mandal changing my name from **Gundabathula Srini Govindarao** (Old Name) to **Gundabattula Srini Govindarao** (New Name) shall Hence forth I am being called as **Gundabattula Srini Govindarao** (New Name) for all purposes.

ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. 120/2022
Between:
కాశి రజనికుమారి -పిటీషనరు
Vs
కాశి రాంప్రసాద్, S/o. భూషణం, వయస్సు 45 సం॥లు, డో.నెం. 2-41, పల్లాలమ్మ గుడి, గాడిలంక, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. -రెస్పాండెంటు
యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా, పై నెంబరు పిటీషనులో పిటీషనరు రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా తెలియచేయుచున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట దివి. **18-03-2024 సం॥ తేదీన ఉదయం 10.30 గం॥** లగాయితు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
పెనుమాల ప్రకాశరావు
అమలాపురం అడ్వకేట్, అమలాపురం
ది.01-3-2024 సెల్: 9949085747

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 27/2022 in **O.S. 193/2021**
Between:
కలిగట్ల నాగేశ్వరరావు ...Decree Holder
Vs
భీముని నారాయణమ్మ ...Judgement Debtor
వేలం ప్రకటన
పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని **ది. 28-03-2024వ తేదీన ఉదయం 10.30 నిమిషముల** లగాయితు పై కోర్టులో వేలం వేయబడును. కావలసినవారు డిక్రీ హోల్డర్‌ని కాని, వారి తరపు అడ్వకేట్ వారి ఆఫీస్ నందు కాని లేక పై కోర్టులో కాని వివరములు తెలుసుకొని పాడుకోవచ్చును.
షెడ్యూలు
తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ పరిధిలో గల జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామపంచాయతి పరిధిలో గల జగ్గంపేట గ్రామం తాలూకు సర్వే నెంబర్ 286/1 మరియు 286/2 లలో ప్లాటు నెంబర్ 12రు చ॥గ॥ 156 లేక చ॥మీ॥ 130-13లు ఖాళీ నివేశన స్థలము అందులో గల పాత డోరు నెంబర్ 2-134రు, మరియు కొత్త డోరు నెంబర్ 2-144, పంచాయతీ అసెస్మెంట్ నెం. 497రు గల ఆర్‌సిసి స్లాబ్ డాబా బిల్డింగ్‌కు హద్దులు మరియు కొలతలు.
తూర్పు: నైనపు మరిడయ్య గారి స్థలం - 31 1/2 అడుగులు. **దక్షిణం:** వైభోగుల వీరబాబు గారి స్థలం - 45 అడుగులు. **పడమర:** పన్నెండు అడుగులు వెడల్పు గల రోడ్ - 31 అడుగులు. **ఉత్తరం:** పక్కుర్తి రాము గారి స్థలం - 45 అడుగులు.
సదరు హద్దుల మధ్యస్తమైన చ॥గ॥ 156లు ఖాళీ నివేశన స్థలము, అందలి ఆర్.సి.సి. డాబా బిల్డింగ్ మరియు అన్ని విధములైన ఈజిమెంటరీ హక్కులతో సహా.
D.Hr. కిమ్మత్తు: రూ. 10,00,000/-
అమీనా కిమ్మత్తు: రూ. 20,00,000/-
J.Drs. కిమ్మత్తు తెలుపలేదు.
దారా శ్రీనివాస్, అడ్వకేట్
డోరు నెంబర్: 5-138, సుభాష్‌వీధి
జగ్గంపేట, సెల్: 9848222455

మహారాజశ్రీ రాజమండ్రి 9వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 774/2023, I.A. 1026/22
O.S. 125/2010
Between:
నల్లమిల్లి వీరవెంకట సుబ్బారెడ్డి -పిటీషనరు
AND
బొదెపు శ్రీనివాసు (died) LRS
R-4: బొదెపు అపర్ణ, D/o. late శ్రీనివాసు, డో.నెం. 79-2/5, తిలక్ రోడ్డు, రాజమండ్రి. ***-రెస్పాండెంటు/R4***
పై నెంబరు I.A. 774/2023 గ్రంథములో శ్రీ కోర్టు వారు Pass చేసిన ఆర్డరు ప్రకారం 4వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు LR పిటీషనులో నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషను ద్వారా R4 అయిన బొదెపు అపర్ణకు శ్రీ కోర్టు వారు నోటీసు అని ఆర్డరు వేసినారు. కావున బొదెపు అపర్ణ గారు **ది. 13-3-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గంటలకు** 9వ జిల్లా కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.వి.రామచంద్రరావు
పిటీషనరు అద్వకేటు
రాజమండ్రి రాజమండ్రి
01-3-2024 సెల్:9397906929

మహారాజశ్రీ రాజమండ్రి 9వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 775/2023, I.A. 1027/22
O.S. 126/2010
Between:
నల్లమిల్లి బుచ్చిరెడ్డి -పిటీషనరు
AND
బొదెపు శ్రీనివాసు (died) LRS
R-4: బొదెపు అపర్ణ, D/o. late శ్రీనివాసు, డో.నెం. 79-2/5, తిలక్ రోడ్డు, రాజమండ్రి. ***-రెస్పాండెంటు/R4***
పై నెంబరు I.A. 775/2023 గ్రంథములో శ్రీ కోర్టు వారు Pass చేసిన ఆర్డరు ప్రకారం 4వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు LR పిటీషనులో నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషను ద్వారా R4 అయిన బొదెపు అపర్ణకు శ్రీ కోర్టు వారు నోటీసు అని ఆర్డరు వేసినారు. కావున బొదెపు అపర్ణ గారు **ది. 13-3-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గంటలకు** 9వ జిల్లా కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.వి.రామచంద్రరావు
పిటీషనరు అద్వకేటు
రాజమండ్రి రాజమండ్రి
01-3-2024 సెల్:9397906929

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.O.P. 81/2023
మధ్య:
బాకి త్రివేణి, వగైరాలు -పిటిషనర్లు
AND
బాకి గీతా గాయిత్రి -రెస్పాండెంటు
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, బాకి త్రివేణి గారు వారిని ఇందులోని 3 మరియు 4 మైనరు పిటిషనర్లుకు గార్డియన్‌గా నియమించి వారి ఆస్తులను మైనర్లు ప్రయోజనార్ధం అమ్ముటకు పర్మిషన్ ఇప్పించమని కోరి ప్రార్ధించుచూ GOP 81/2023 గా పిటీషను దాఖలు చేసినారు. ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న **ది. 25-3-2024 ఉదయం 10.30 నిమిషములకు** కాకినాడ 6వ జిల్లా కోర్టులో హాజరు అయి తెలుప వచ్చును. లేనిచో ఏ అభ్యంతరములు లేనట్లుగా పరిష్కరింపబడునని తెలియజేయడమైనది.
వై.శ్రీరాములు
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
29-2-2024 సెల్: 9701857162

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.248 of 2022 In AC No: 1073 of 2012
Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.
Vs
Gudemellanka Srinivasa Rao & another ...JDrs
JDr No.1: Gudemellanka Srinivasa Rao, S/o.Basava Raju, D.No:1-67, Mattaparru, Malikipuram
JDr No.2: Manda Pullaiah, S/o.Sampada Rao, D.No:1-67, Mattaparru, Malikipuram
The above named D Hr company has instituted the above ARB.EP 248/2022 against you, and the same stands posted to **22-03-2024 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
V.R. Vidya Sankaram
Amalapuram Advocate, Amalapuram
Dt.01-03-2024 98492 93793

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.250 of 2022 In AC No: 509 of 2011
Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.
Vs
Nitipudi Subbarayudu & another ...JDrs
JDr No.1: Nitipudi Subbarayudu, S/o.Nageswara Rao, D.No:1-243/1, Razole.
JDr No.2: Nitipudi Venkateswara Rao, S/o.Sampada Rao, D.No:1-242, Razole.
The above named D Hr company has instituted the above ARB.EP 250/2022 against you, and the same stands posted to **11-03-2024 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
V.R. Vidya Sankaram
Amalapuram Advocate, Amalapuram
Dt.01-03-2024 98492 93793

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.27 of 2021 In AC No: 324 of 2019
Between:
Shriram Transport Finance Co., Ltd. Amalapuram Branch, rep by its GPA holder **B.Srinivas Reddy** ...DHr.
Vs
Medicherla Naga Babu & another ...JDrs
JDr No.1: Medicherla Naga Babu, S/o.Madhava Rao, D.No:5-25, Ramarajulanka, Malikipuram (M).
JDr No.2: Kandhula Venkata Surya Prasad, S/o.Naga Bhushanam, D.No:7-174, Sivalayam Road, Ramarajulanka, Malikipuram (M).
The above named D Hr company has instituted the above ARB.EP 27/2021 against you, and the same stands posted to **11-03-2024 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//
V.R. Vidya Sankaram
Amalapuram Advocate, Amalapuram
Dt.01-03-2024 98492 93793

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, రాజమండ్రి వారి కోర్టులో
O.S. 76/22
Between:
Sanku Surendra Rao and Others ...Plaintiffs
AND
Konala Prathapa Reddy and Others ...Defendants
To:
1. Konala Prathapa Reddy, S/o. Anjaneya Reddy, Flat No. 2/12, Ashok Nagar, Door No. 57, Chennai. ...1st Defendant
2. Chintakayala Lakshmi Durga, W/o. Subba Rao, Flat No. S-3, Bhanu Towers, Jawaharlal Nehru Road, Rajahmundry. ...4th Defendant
3. Puvaladas Bhaskara Naga Durga Gangadhar, S/o. Venkata Rao, Prasanthi Nagar, Kondapur Police Academy, Serilingampalli, Rangareddy Dist., State of Telengana. ...5th Defendant
పై నెంబరు దావాలో 1, 4, 5 ప్రతివాదులు అయిన మీకు దావా సమన్లు అమలు జరుగుట లేదు. **18-3-2024వ తేదీన** వాయిదా అయి ఉన్నది. ఈ దావా విషయమై మీరు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియచేసుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
అడ్వకేట్లు, రాజమండ్రి